పాలేరులో జేఎన్టీయూహెచ్ కాలేజీకి శంకుస్థాపన

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా పనులకు శ్రీకారం

6

విద్య, వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యం

• ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి • నర్సింగ్ కళాశాలలో జపనీస్, జర్మన్ భాషలు నేర్పేందుకు చర్యలు • రూ.108 కోట్ల 60 లక్షలతో నిర్మించే జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలకు శంకుస్థాపన • ఏదులాపురం మున్సిపాలిటీలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేసిన సీఎం రేవంత్‌రెడ్డి

రూరల్, ఆంధ్రప్రభ: విద్య, వైద్య రంగాలకు అత్యంత ప్రాధాన్యత కల్పిస్తున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఖమ్మం జిల్లాలో సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, జిల్లా ఇన్‌చార్జి మంత్రి వాకిటి శ్రీహరి, ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యేలు నాగేశ్వరరావులతో కలిసి పర్యటించారు. జిల్లా కేంద్రమైన ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పాలేరు నియోజకవర్గ పరిధి ఏదులాపురం మున్సిపాలిటీలో రూ.108 కోట్ల 60 లక్షల వ్యయంతో చేపట్టిన జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల నూతన భవనాలకు సీఎం పూజ చేశారు. కూసుమంచిలో 5 ఎకరాల విస్తీర్ణంలో 45 కోట్లతో నిర్మించనున్న 100 పడకల ఆసుపత్రి నిర్మాణానికి, రూ.162 కోట్ల 54 లక్షలతో మున్నేరు-పాలేరు లింక్ కెనాల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అలాగే రూ.25 కోట్లతో 5 ఎకరాల విస్తీర్ణంలో నూతనంగా నిర్మించిన నర్సింగ్ కళాశాలను, మద్దులపల్లిలో 23 ఎకరాల విస్తీర్ణంలో రూ.20 కోట్లతో నిర్మించిన మార్కెట్ యార్డును ప్రారంభించారు. అనంతరం నర్సింగ్ కళాశాలలో విద్యార్థులతో సీఎం రేవంత్ రెడ్డి విద్యార్థినులకు నర్సింగ్ కళాశాల నూతన భవన ప్రారంభోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. దిశగా నిర్వహణలో భాధ్యతతో నర్సులు పని చేయాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోనే కాకుండా విదేశాలలో కూడా జీఎన్సీ నర్సింగ్ చదివిన విద్యార్థులకు మంచి డిమాండ్ ఉందన్నారు. గతంలో ఇంజనీరింగ్ చదివిన వారికి విదేశాలలో ఎక్కువ అవకాశాలు దొరుకుతు, నేడు పరిస్థితులు పూర్తిగా మారిపోయాయని సైద్ధ రంగంలో అనేక ఉపాధి అవకాశాలు విదేశాలలో ఉన్నట్లు సీఎం రేవంత్ తెలిపారు. జపాన్, జర్మనీ, దక్షిణ కొరియా వర్కర్లుగలో అక్కడ లక్షలాదిగా నర్సులు కొరత ఉన్నట్లు గుర్తించారన్నారు. మన విద్యార్థులకు ఆక్కడి భాష, సంస్కృతి నేర్పించడం చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. నర్సింగ్ కళాశాలలో జపనీస్, జర్మన్ భాషలు నేర్పించడం అవసరమైన చర్యలు చేపట్టామని అన్నారు. జపాన్, జర్మనీ ప్రభుత్వాలతో తెలంగాణ ప్రభుత్వం అవసరమైన ఒప్పందాలు చేసుకున్నట్లు సీఎం తెలిపారు. నర్సింగ్ విద్యార్థులు బాగా చదువుకొని భవిష్యత్తులో పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తూ ఆదర్శవంతంగా విధులు నిర్వహించాలని, నర్సింగ్ విద్యార్థినులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించనున్నట్లు తెలిపారు.

డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ, ప్రజా ప్రభుత్వం చేపట్టిన తర్వాత నర్సింగ్ కళాశాలతో పాటు హాస్టల్ భవనాలను ఆధునాతన సాంకేతికతను వినియోగిస్తూ సౌకర్యాలు కల్పించనున్నట్లు సీఎం తెలిపారు. ఎంపీ లు రామసహాయం రఘురాంరెడ్డి, మల్లు రవి, ఎమ్మెల్యేలు రాందాస్‌నాయక్, మట్టా రాగమయి, కోరం కనకయ్య, పాయం వెంకటేశ్వర్లు, తెల్లం వెంకట్రావు, కార్పొరేషన్ చైర్మన్లు మువ్వా విజయ్‌బాబు, రాయల నాగేశ్వరరావు, నాయుడు సత్యనారాయణ, ఖమ్మం కలెక్టర్ అనుదీప్, సీపీ సునీల్‌దత్, అదనపు కలెక్టర్లు శ్రీజ, శ్రీనివాసరెడ్డి, కేఎంసీ కమిషనర్ అభిషేక్, ఏదులాపురం మున్సిపల్ కమిషనర్ ఆళ్ల శ్రీనివాసరెడ్డి, సంధంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పాలేరులో ప్రగతి పవనాలు.. విద్యా రంగానికి పెద్దపీట

- జేఎన్‌టీయూ ఇంజినీరింగ్ కళాశాలకు సీఎం రేవంత్ శంకుస్థాపన
- హాజరైన ఉప ముఖ్యమంత్రి భట్టి, మంత్రులు తుమ్మల, పొంగులేటి, ఉత్తమ్
- తరలివచ్చిన ఎంపీలు, జిల్లా యంత్రాంగం

కూకట్ పల్లి, నవభారత ప్రతినిధి, జనవరి 18: జిల్లా విద్యా ముఖ చిత్రంలో మరో కీలక ఘట్టం ఆవిష్కృతమైంది. పాలేరులో నూతనంగా ఏర్పాటు చేయనున్న జేఎన్‌టీయూహెచ్ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ భవన నిర్మాణ పనులకు అదివారం ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఘనంగా శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమం రాష్ట్ర మంత్రులు, పార్లమెంటు సభ్యులు, అధికారుల సమక్షంలో అట్టహాసంగా జరిగింది. ఈ శుభకార్యక్రమానికి ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క, ఖమ్మం జిల్లా ఇన్‌చార్జి మంత్రి, క్రీడలు, యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రత్యేక అతిథులుగా హాజరయ్యారు. పాలేరులో ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటుతో గ్రామీణ విద్యార్థులకు సాంకేతిక విద్య మరింత చేరువకానుందని ఈ సందర్భంగా నేతలు అభిప్రాయపడ్డారు. ఎంపీలు, వర్సిటీ అధికారుల హాజరు.. శంకుస్థాపన వేడుకలో రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, డాక్టర్ బండి పార్థసారథి రెడ్డి, గారపాటి రేణుకా చౌదరితో పాటు ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి, నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లు రవి, జేఎన్‌టీయూహెచ్ వైస్ ఛాన్సలర్ డాక్టర్ టి.కిషన్ కుమార్ రెడ్డి గౌరవ అతిథులుగా పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పి.శ్రీజ, రెవెన్యూ అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస రెడ్డి ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరై ఏర్పాట్లను పర్యవేక్షించారు. జేఎన్‌టీయూహెచ్ రిక్టార్ ప్రొఫెసర్ కె.విజయ కుమార్ రెడ్డి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె.వెంకటేశ్వరరావు, చీఫ్ ఇంజినీర్ ప్రొఫెసర్ ఎస్.శ్రీనివాసులు, యూసీఈఓ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ వి.వెంకటేశ్వర రెడ్డి, ఈఈ పి.చంద్రశేఖర్ తదితరులు అతిథులకు సాదర స్వాగతం పలికి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

విద్య, వైద్యరంగాలకు ప్రాధాన్యం

- పాలేరు నియోజకవర్గ పర్యటనలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- ఏదులాపురం మున్సిపాలిటీలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

నర్సింగ్ కళాశాల, వ్యవసాయ మార్కెట్‌ను ప్రారంభిస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు

ఖమ్మం రూరల్, జనవరి 18: విద్య, వైద్యరంగాలకు అధిక ప్రాధాన్యం కల్పిస్తున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గంలోని ఖమ్మం రూరల్, కూసుమంచి మండలాల్లో ఆదివారం ఆయన పర్యటించారు. డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క, జిల్లా ఇన్‌చార్జి మంత్రి వాకిటి శ్రీహరి, వివిధ శాఖల మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావులతో కలిసి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఖమ్మం రూరల్ మండలం మద్దులపల్లిలో రూ.108.60 కోట్లతో చేపట్టిన జేఎన్‌టీయూ ఇంజనీరింగ్ కళాశాల భవన నిర్మాణానికి; కూసుమంచిలో 5 ఎకరాల విస్తీర్ణంలో రూ.45 కోట్లతో నిర్మించనున్న 100 బెడ్ల ఆసుపత్రి నిర్మాణానికి, రూ.163 కోట్లతో చేపట్టిన మున్నేరు - పాలేరు లింక్ కెనాల్ నిర్మాణ పనులకు సీఎం రేవంత్‌రెడ్డి శంకుస్థాపనలు చేశారు. అదే విధంగా మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్, నర్సింగ్ కళాశాల నూతన భవనాలను ప్రారంభించారు. పేదలకు నాణ్యమైన వైద్యం అందించేందుకు తమ ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. టీఎస్సీ నర్సింగ్ చేసిన విద్యార్థులకు మంచి డిమాండ్ ఉందన్నారు. జపాన్, జర్మనీ, దక్షిణ కొరియా లాంటి దేశాల్లో నర్సుల కొరత ఉన్నట్లు గుర్తించినట్లు చెప్పారు. నర్సింగ్ విద్యార్థులు బాగా చదువుకొని భవిష్యత్తులో పేదలకు మంచి సేవలు అందిస్తూ, ఆదర్శవంతంగా విధులు నిర్వహించాలని ఆకాంక్షించారు. విద్యార్థినులకు అవసరమైన సౌకర్యాలు కల్పించనున్నట్లు సీఎం తెలిపారు. ఎంపీ లు రామసహాయం రఘురాంరెడ్డి, మల్లు రవి, ఎమ్మెల్యేలు రాందాస్‌నాయక్, మట్టా రాగమయి, కోరం కనకయ్య, పాయం వెంకటేశ్వర్లు, తెల్లం వెంకట్రావు, కార్పొరేషన్ చైర్మన్లు మువ్వా విజయ్‌బాబు, రాయల నాగేశ్వరరావు, నాయుడు సత్యనారాయణ, ఖమ్మం కలెక్టర్ అనుదీప్, సీపీ సునీల్‌దత్, అదనపు కలెక్టర్లు శ్రీజ, శ్రీనివాసరెడ్డి, కేఎంసీ కమిషనర్ అభిషేక్, ఏదులాపురం మున్సిపల్ కమిషనర్ ఆళ్ల శ్రీనివాసరెడ్డి, సంధంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పాలేరులో జేఎన్టీయూహెచ్ కాలేజీకి శంకుస్థాపన

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా పనులకు శ్రీకారం
హాజరైన ఉప ముఖ్యమంత్రి భట్టి, మంత్రులు తుమ్మల, పొంగులేటి

కేపీహెచ్బీ కాలనీ, మనం న్యూస్ : జేఎన్టీయూహెచ్ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ పాలేరు (యూసీఈఓ) క్యాంపస్ నిర్మాణ పనులకు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఖమ్మం జిల్లా పాలేరులో నిర్మాణం చేయనున్న ఈ విద్యాసంస్థ పనులకు ఆదివారం ఆయన లాంఛనంగా శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమానికి ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, పశుసంవర్ధక శాఖ, జిల్లా ఇన్చార్జి వాకిటి శ్రీహరి హాజరయ్యారు.అనంతరం జరిగిన కార్యక్రమంలో ఎంపీలు వద్దిరాజు రవిచంద్ర, బండి పార్థసారథి రెడ్డి, రేణుకా చౌదరి, ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి, నాగర్కర్నూల్ ఎంపీ మల్లు రవి, జేఎన్టీయూహెచ్ వైస్ ఛాన్సలర్ టి.కిషన్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్లు పి.శ్రీజ, పి.శ్రీనివాస రెడ్డి, జేఎన్టీయూహెచ్ రిక్టార్ కె.విజయ కుమార్ రెడ్డి, రిజిస్ట్రార్ కె.వెంకటేశ్వరరావు, చీఫ్ ఇంజినీర్ ఎస్.శ్రీనివాసులు, ప్రిన్సిపాల్ వి.వెంకటేశ్వర రెడ్డి తదితరులు ఈ వేడుకలో పాలుపంచుకున్నారు.